**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది. 06-12-2017.**

# 55వ హోంగార్డ్స్ వ్యవస్థాపక దినోత్సవం - 2017

55వ హోంగార్డుల వ్యవస్థాపక దినోత్సవ కార్యక్రమం ది.6.12.17న విజయవాడ పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్‌లో ఘనంగా నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథిగా ఈ కార్యక్రమానికి విచ్చేసిన విజయవాడ జాయింట్ పోలీస్ కమీషనర్ శ్రీ బి.వి.రమణకుమార్ ఐపిఎస్ గారు సాయుధులైన హోంగార్డుల నుండి గౌరవ వందనాన్ని స్వీకరించి, 55వ హోంగార్డ్స్ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు తెలియజేసి, ఆయన తన సందేశాన్ని అందించారు.

పరేడ్ కంపెనీ కమాండర్‌గా శ్రీ వి.శేషాచార్యులు సారధ్యం వహించగా, సాయుధులైన హోంగార్డులు చక్కటి లయబద్ధంగా కవాతు నిర్వహించి అలరించడం జరిగింది. అలాగే ఉత్తమ కవాతు ప్రదర్శించి ప్రతిభ చూపిన మొదటి ప్లటూన్‌ను జాయింట్ పోలీస్ కమీషనర్ అభినందించి ప్లటూన్ కమాండర్‌లు శ్రీ సునీల్ మరియు శ్రీ సురేష్‌లకు జ్ఞాపికలను అందించారు.

అనంతరం హోంగార్డ్స్ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీల్లో గెలుపొందిన హోంగార్డులకు బహుమతులు మరియు హోంగార్డ్స్ విభాగం అధికారులు మరియు సిబ్బందికి జ్ఞాపికలు అందించి అభినందించారు. ఈ సందర్భంగా పోలీస్ పరేడ్ గ్రౌండ్ నుండి ప్రారంభమైన హోంగార్డ్స్ ర్యాలీని జాయింట్ పోలీస్ కమీషనర్ గారు జండాఊపి ప్రారంభించారు.

కార్యక్రమంలో విజయవాడ లా & ఆర్డర్ 2 డిసిపి శ్రీ కాంతి రాణ టాటా ఐపిఎస్, లా & ఆర్డర్ 1 డిసిపి శ్రీ డా॥గజరావు భూపాల్ ఐపిఎస్, అడ్మిన్ డిసిపి శ్రీ జె.బ్రహ్మారెడ్డి, సెక్యూరిటీ వింగ్ డిసిపి శ్రీ అమర్‌నాధ్, హోంగార్డ్స్ కమాండెంట్ శ్రీ ప్రకాశరావు, హోంగార్డ్స్ డిఎస్‌పి శ్రీ రామకృష్ణ, నగరంలో విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు మరియు సిబ్బంది, హోంగార్డులు, వారి కుటుంబాలు తదితరులు పాల్గొన్నారు.

## పోటీల్లో గెలుపొందిన వారి వివరాలు :

⇨ **షాట్‌పుట్**

పురుషుల షాట్‌పుట్ విభాగంలో మొదటి విజేతగా డి.శ్రీనివాసరెడ్డి, రెండవ విజేతగా వి.కుమార్ మరియు మూడవ విజేతగా జె.సుధాకర్ నాయక్ నిలిచారు. అలాగే మహిళల షాట్‌పుట్ విభాగంలో మొదటి విజేతగా సుల్తానా యశోదా, రెండవ విజేతగా టి.అరుణకుమారి మరియు మూడవ విజేతగా ఎం.రాజేశ్వరిలు నిలిచారు.

⇨ **100 మీ. పరుగు**

పురుషుల 100 మీటర్ల పరుగులో మొదటి విజేతగా జె.సుధారక్ నాయక్, రెండవ విజేతగా డి.శ్రీనివాసరెడ్డి మరియు మూడవ విజేతగా వి.కుమార్‌లు నిలిచారు. అలాగే 100 మీటర్ల మహిళల పరుగులో మొదటి విజేతగా ఎం.నాగచందు, రెండవ విజేతగా టి.అరుణకుమారి మరియు మూడవ విజేతగా షేక్ మీరాభీలు నిలిచారు.

⇨ **డిస్కస్‌త్రో**

పురుషుల విభాగంలో మొదటి విజేతగా వి.కుమార్, రెండవ విజేతగా డి.శ్రీనివాసరెడ్డి మరియు మూవడ విజేతగా జె.సుధాకర్ నాయక్‌లు నిలిచారు. అలాగే మహిళల విభాగంలో మొదటి విజేతగా సుల్తానా యశోధ, రెండవ విజేతగా టి.అరుణకుమారి మరియు మూడవ విజేతగా ఎం.రాజేశ్వరిలు నిలిచారు.

--xx--